
RNI NO. APTEL/2006/18110

నిజామాబాద్





కామారెడ్డి

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....

# ప్రజాగళం

తెలుగు దినపత్రిక


బుధవారం 28 -01-2026




## నిజామాబాదు భరోసా కేంద్రం 1వ వార్షికోత్సవ వేడుకలు

నిజామాబాద్ క్రైమ్, జనవరి 27( ప్రజాగళం)నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య,ఆదేశాల మేరకు భరోసా కేంద్రం 1వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వినాయక్‌నగర్‌లోని ఎస్.ఆర్ జూనియర్ కాలేజీలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ డీసీపీ(అడ్మిన్)జి.బస్వా రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి అడిషనల్ డీసీపీ (అడ్మిన్) జి. బస్వా రెడ్డి మాట్లాడుతూ, పోక్సో కేసుల్లో పిల్లలు ఎదుర్కొనే శారీరక (ఫిజికల్), మానసిక (మెంటల్) వేదనలను గుర్తించి వారికి తక్షణ రక్షణ, సహాయం అందించడమే భరోసా కేంద్రాల ప్రధాన లక్ష్యమని వివరించారు. భరోసా కేంద్రాలు బాధిత పిల్లలకు భద్రతతో పాటు మానసిక స్థైర్యాన్ని కల్పించే వేదికలుగా పనిచేస్తున్నాయని తెలిపారు. అలాగే పోక్సో చట్టంపై అవగాహన కల్పిస్తూ, పిల్లల హక్కులను కాపాడడమే ఈ చట్టం ఉద్దేశమని వివరించారు. పిల్లలు తమపై జరుగుతున్న అన్యాయాలను భయంతో దాచుకోకుండా నమ్మకమైన పెద్దలకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కూడా అందించారు. లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకుని క్రమశిక్షణ, కష్టపడి చదువు ద్వారా మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని విద్యార్థులకు సూచించారు. పిల్లల భద్రతతో పాటు వారి భవిష్యత్తు నిర్మాణం కూడా ముఖ్యమని, ఇందులో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం మొత్తం కలిసినప్పుడే సానుకూల మార్పు సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం భరోసా కేంద్రం 1వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్టింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి , కాలేజ్ ప్రిన్సిపాల్ ఐ. దేవేందర్ రెడ్డి, 4 టౌన్ సీఐ సతీష్, భరోసా కేంద్ర కోఆర్డినేటర్ రోజా లు హాజరయ్యారు.

## నిజామాబాద్ నగర డివిజన్ నూతన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏసీపీగా బి.ప్రకాష్ బాధ్యతలు స్వీకరణ



నిజామాబాద్, జనవరి 27( ప్రజా గళం ప్రతినిధి ): గతంలో ఇక్కడ ఏసీపీగా విధులు నిర్వహించిన రాజా వెంకటరెడ్డి హైదరాబాద్ లోని డీజీపీ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సైబరాబాద్ స్పెషల్ బ్రాంచ్ ఏసీపీగా పనిచేస్తున్న బి.ప్రకాష్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో నిజామాబాద్ నగరంలో పని చేసిన అనుభవం ఉన్న అధికారి ఆయనకు కలదు. పోలీస్ కార్యాల యానికి చేరుకున్న ఆయనకు సిబ్బంది, తోటి అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ఏసీపీ ప్రకాష్ మీడియాతో మాట్లాడారు. నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. నగరంలో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడతామన్నారు.

# పుర పోరుకు మోగిన నగరా

- షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల కమిషన్.
- రేపటి నుండే నామినేషన్ల ప్రక్రియ.

నిజామాబాద్, జనవరి 27( ప్రజా గళం ప్రతినిధి ) రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల సందడి మొదలైంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో రాష్ట్రంలోని ఏడు కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలలో ఎన్నికలు జరగనున్నాయి. ఈనెల 28వ తేదీ నుండి 30వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించరున్నారు. 31న స్క్రూటీని ఉంటుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్ జరగనుంది. 13వ తేదీన కౌంటింగ్ అదే రోజున ఫలితాలు వెల్లడి కానున్నాయి. రాష్ట్ర మొత్తం మీద సుమారుగా 52 లక్షల మంది ఓటు హక్కును వినియోగించుకొనున్నారు. ఇందూర్ బల్దియాలోని 60 డివిజన్లలో కాంగ్రెస్,బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను రంగంలోకి దించనుంది. మజ్లిస్ పార్టీ 25 డివిజన్లలో పోటీ చేయనుంది.




ఇందూరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ స్థానం జనరల్ మహిళకు కేటాయించడంతో ప్రధాన పార్టీల నుండి నగరంలోని ప్రముఖులు పోటీకి సై అంటున్నారు. ఎన్నికల షెడ్యూల్ వస్తుందన్న సమాచారంతో కాంగ్రెస్, బిజెపి పార్టీలు నగరంలో గత వారం రోజులుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి తమ అధిపత్యాన్ని చాటుకున్నారు.











## మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా డిస్ట్రిబ్యూ షన్ సెంటర్ ను పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి.

డిస్ట్రిబ్యూషన్ కు సంబంధించిన అంశాలపై అధికారులతో కలెక్టర్ చర్చించారు.

బోధన్ ప్రతినిధి,జనవరి 27:(ప్రజా గళం) : మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం బోధన్ పట్టణంలోని విజయ మేరీ హైస్కూల్ లో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించారు.మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం బోధన్ మున్సిపాలిటీకి సంబంధించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కోసం విజయ మేరీ పాఠశాలలో అనువుగా ఉన్న ఆయా విభాగాల గదులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.రవాణా, పార్కింగ్ సదుపాయాలతో పాటు,భద్రతాపరమైన అంశాలను పరిశీలన జరిపారు.సబ్ కలెక్టర్ వికాస్ మహతో,మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ ఇతర అధికారులతో డిస్ట్రిబ్యూషన్ కు సంబంధించిన అంశాలపై చర్చించారు.ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ సాఫీగా జరిగేలా,అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రిపోలింగ్ కు ఆస్కారం ఉండకూడదని అన్నారు.కలెక్టర్ వెంట తహసీల్దార్ విఠల్,సంబంధిత అధికారులు ఉన్నారు.

## ఎడపల్లిలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గణ తంత్ర దినోత్సవ వేడుకలు.

జాతీయ జెండా ఆవిష్కరించిన మున్నూరు సంఘం అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాస్..



ఎడపల్లి,జనవరి 26: (ప్రజా గళం) ఎడపల్లి మండల కేంద్రంలో భారతదేశం 77వ గణ తంత్ర దినోత్సవం పురస్కరించుకొని స్థానిక మున్నూరు కాపు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా గణ తంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహిం చారు.ఎడపల్లి గ్రామంలో గణ తంత్ర దినోత్సవం సందర్భంగా మున్నూరు కాపు గ్రామ సంఘం అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాస్ సంఘం వద్ద జాతీయ జెండాను ఎగురావేసి గౌరవ వందనం స్వీకరించారు. ఈ వేడుకల కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కందగట్ల రాంచందర్ (అన్నాసేట్), మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు ఆకుల శ్రీనివాస్, నాయిడి పోతన్న, బర్దిపూర్ విఠల్, బర్దిపూర్ ప్రవీణ్, దూస గంగాధర్,కల రాజేశ్వర్, కటకం సాయిలు,కటకం సుధాకర్,కంజర్ సత్యనారాయ ణ,అల్లాడి శ్రీనివాస్, కటకం శంక ర్,కంజర్ కాశినాథ్,ఆకుల సంతోష్,పాల్గొన్నారు.

## 35 యేండ్లుగా నరేంద్ర స్మారక పోటీలు నిర్వహించటం అభినందీయం : డాక్టర్ జలగం తిరుపతి రావు





నిజామాబాద్ సిటీ, జనవరి 27 ( ప్రజాగళం) విధి నిర్వహణలో జర్నలిస్టు మల్లెపూల నరేంద్ర ఆకస్మికంగా మరణించి 35 యేండ్లు గడుస్తున్న ఆయనను గుర్తు పెట్టుకుని జర్నలిస్టులు నరేంద్ర స్మారక క్రీడా పోటీలు నిర్వహించటం అభినందీయమని ప్రముఖ వైద్యుడు జలగం తిరుపతి రావు అన్నారు. నరేంద్ర మెమోరియల్, నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఆఫీసర్స్ క్లబ్ లో మంగళవారం జర్నలిస్టులకు షటిల్ టౌర్నమెంట్ జరిగింది. ఈ పోటీలను ప్రారంభించిన వైద్యుడు తిరుపతిరావు మాట్లాడుతూ అన్నిరకాల వయస్సుల గల జర్నలిస్టులు, వైద్యులు, అధికారులు అన్నిరంగాల్లో నిష్ణాతులైన ఉన్నారు. ఎంత వయస్సు ఉన్న సరే వయస్సు నంబరే తప్పా మనస్సుకు కాదన్నారు. అటువంటి వారిని ప్రోత్సహిం చేందుకు ఇలాంటి క్రీడలు ఎంతో ఉపయోగ పడుతాయన్నారు. ప్రస్తుతం యువత మొబైల్లో గేమ్స్, వీడియో గేమ్స్ కు అలవాటై పోతున్నారు.

మైదానంలో ఆడే క్రీడాలను పూర్తిగా మరిచి పోతున్నారు. మైదానంలో ఆడే క్రీడాలతోనే శారీరకంగా, మానసికంగా, ఉత్సహంగా,ఉల్లాసంగా ఉంటుందన్నారు. చాలమంది చదువుతో ఒత్తిడిలకు గురైవుతున్నారు. అటువంటి వారికి ఆటలు ఆడటం అలవాటు ఉన్నట్లు అయితే ఒత్తిడిలు తగ్గి వారి ఆరోగ్యం మెరుగైతుందన్నారు. ఇలాంటి క్రీడలను గత 35 సంవత్సరాలుగా పాత్రహిస్తున్న మల్లెపూల నరేంద్ర మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, కన్వీనర్, ప్రెస్ క్లబ్ జర్నలిస్టులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో నరేంద్ర మెమోరియల్ స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ డి సాయిలు, కన్వీనర్ మల్లెపూల నర్సయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పంచరెడ్డి శ్రీకాంత్, ఐజేయూ నాయకులు బొబ్బిలి నర్సయ్య, ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యుడు చింతల గంగాదాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు,హైమద్ అలీఖాన్, ప్రెస్ క్లబర్ ప్రధాన కార్యదర్శి వాగ్మేరే సుభాష్, కోశాధికారి రాజ్ కుమార్, ఆఫీసర్స్ క్లబ్ మేనేజర్ సురేష్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

షటిల్ విజేతలు ...

జర్నలిస్టు నరేంద్ర స్మారకార్థం నిర్వహించిన షటిల్ పోటిల ఫైనల్ మ్యాచ్ లో భానుతేజ, సందీప్ ల పై శ్రీకాంత్, రాజలింగం జట్టు 6 -15 తేడాతో గెలుపొందింది.

# సంగీత కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం చెల్లించాలి..

## వామపక్ష విద్యార్థి సంఘాల డిమాండ్..

బాన్సువాడ,జనవరి 27, ప్రజా గళం. బోర్లం గురుకుల పాఠశాలలో మృతి చెందిన విద్యార్థిని సంగీత కుటుంబానికి 50 లక్ష లు నష్ట పరిహారం చెల్లించాల ని విద్యార్థి సంఘాల నాయకు లు డిమాండ్ చేశారు. మంగళ వారంబాన్సువాడ పట్టణంలో ఉన్న ఆర్ఎన్‌బీ అతిథి గృహం లో వామపక్ష విద్యార్థి సంఘా ల ఆధ్వర్యంలో విలేకరుల సమా వేశం నిర్వహించారు సమావేశంలో ప్రగతిశీల ప్రజా స్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు యన్. బాల్ రాజ్ మాట్లాడుతూ బాన్సువా డ మండలం బోర్లం గ్రామంలో ని బాలికల గురుకుల పాఠ శాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని సంగీ త మృతి చెందిన ఘటనకు నేటికి మూడు రోజులు గడిచి నా, సంబంధిత పాఠశాల ప్రధా నో పాధ్యాయురాలు సునీత ను అదుపులోకి తీసుకోక పోవడం అత్యంత శోచనీయ మని అన్నారు. విద్యార్థిని సంగీతనుప్రధా నోపాధ్యాయురాలు సునీత తన వ్యక్తిగత పనులకోసంఉపయోగించుకోవడం



వల్లనే ఈ దుర్ఘటన జరిగిందని,ఒక నిండు ప్రాణం కోల్పోయిందనిఆరోపించారు.

ఈ ఘటనకు పూర్తి బాధ్యత వహిస్తూ ప్రధానోపా ధ్యాయు రాలు సునీత విద్యార్థిని కుటుం బానికి యాభై లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం వెంటనే విద్యార్థిని కుటుంబం లోని ఒకరికి ప్రభుత్వఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సునీతపై నేర కేసులునమోదు చేసి, మోసం కేసులతో పాటు బెయిల్ లభించని నిబంధనల కింద కేసులు పెట్టి జైలుకు పం పించాలని, శాశ్వతంగాప్రభుత్వ ఉద్యోగం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పట్టించుకోకపోతే విద్యార్థి సంఘాలఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలి నివా సాన్ని ముట్టడించడంతో పా టు,పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రఘురాం నాయక్,తెలంగాణ స్టూడెంట్స్ ప్రోగ్రెసివ్ సంఘం జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్,డెమోక్రటికస్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు జీవన్ రాథోడ్,నాయకులు కుషాల్, రమేష్, మైపాల్, సుభోద్ సాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....
ప్రజాగళం
తెలుగు దినపత్రిక
బుధవారం
28-01-2026

## అక్షరాస్యతే లక్ష్యంగా ఏకల్ అభియాన్ సేవా బాట.



బాన్సువాడ, జనవరి 27 ప్రజా గళం.: బాన్సువాడ మండలం తాడ్కోల్ గ్రామంలోని అయ్యప్పసన్నిధానంలో ఏకల్ అభియాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆచార్యుల ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం మంగళ వారం ప్రారంభమైంది.ఈ కార్యక్ర మాన్ని ఏకల్ అభియాన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గాజుల రాజులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకల్ అభియాన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా గ్రామీణ ప్రాంతా ల్లోని పేదలు, గిరిజ నులకు విద్యను అందిస్తున్నామని తెలిపారు.మారుమూల గ్రామాల్లో అక్షరాస్యతను పెంపొందించి, పేద రిక నిర్మూలన సాధించడమే ఏకల్ అభియాన్ ప్రధాన లక్ష్యమని అన్నా రు.2020 నాటికి దేశవ్యాప్తంగా ఏకల్ అభియాన్ ద్వారా 1,02,753 పాఠశాలలు నిర్వహించ బడుతున్నాయని ఆయనవెల్లడించారు. సేవా దృక్పథంతో పనిచేస్తున్న కార్యకర్తల సేవలు దేశ సైనికుల సేవలతో సమానమని కొనియాడారు.కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ప్రముఖులు సత్యనారాయణ,వెంకట్రావు,ఏకల్ అభియాన్ పాఠశాల ప్రముఖులు రమాదేవి, అంజ య్య, భారతి, రాచప్ప, నర్సింలు,ఏకల్ అభియాన్ బాధ్యులు నటరాజ్, పవిత్ర,అర వింద్, మల్లికార్జున్, విట్టల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ ధర్మతేజ.



బాన్సువాడ, జనవరి 27, ప్రజాగళం. : బీర్కూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం గ్రామ సర్పంచ్ ఆరిగి ధర్మతేజసందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని హాజరు రిజిస్టర్లు,ఇతర పలు రికార్డు లనుపరిశీలించారు.అనంతరం మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీలేఖతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధిం చిన పలు అంశాలపై చర్చిం చారు.ఈ సందర్భంగా రేబిస్ టీకా,పాము కాటు నివారణ టీకాలు తదితరాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని సర్పంచ్ ధర్మతేజ మండల వైద్యాధికారికి సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ ధర్మతేజతో పాటు శివ యాదవ్, చామకూర రాజు, సంతోష్ పటేల్, ఖాజా, కాశీరాం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలు, ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న దొంగ అరెస్ట్.

### వివరాలు వెల్లడించిన నందిపేట ఎస్సై శ్యామ్ రాజ్.



నందిపేట్ జనవరి 27 ( ప్రజా గళం) :నిజామాబాద్ జిల్లాలోని వివిధ ప్రాంతాలలో చోరీలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు నందిపేట్ ఎస్సై శ్యామ్ రాజ్ తెలిపారు. చోరీలకు సంబంధించిన వివరాలను మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై శ్యామ్ రాజ్ వెల్లడించారు. మంగళవారం మధ్యాహ్నం 12:30 గంటలకు ఐలపూర్ గ్రామం సబ్ స్టేషన్ కెనాల్ కట్టా నందిపేట ఎస్సై శ్యామ్ రాజ్, ఎస్సై రామ్ తన సిబ్బంది తో వాహనాలు తనిఖీలు చేస్తుండగా, పోలీసులను చూసి ఒక వ్యక్తి పారిపోయే ప్రయత్నం చేశాడన్నారు. పోలీసుల నుండి తప్పించుకునే ప్రయత్నం చేసిన వ్యక్తిపై అనుమానం వచ్చి పట్టుకొని విచారించడం జరిగిందన్నారు. అతను మాక్లూర్ మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన దర్పల్లి సాయిలు గా గుర్తించడం జరిగిందన్నారు.. అతనిని విచారించగా తాను నిజామాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలలో గుడిలలో, ఇండ్లలో చోరీలకు పాల్పడినట్లు అంగీకరించడం జరిగిందన్నారు. అతని వద్ద నుండి 12 గ్రాముల బంగారం, 22 గ్రాముల వెండి,ఒక పల్సర్ బైక్-గాజు15దీజు 1126 వాటిని స్వాధీన పరుచుకున్నట్లు వెల్లడించారు..ఈ కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన ఎస్ఐ శ్యామ్ రాజ్, ఎస్ఐ రామ్, ఆర్మూర్ రూరల్ క్రైమ్ పార్టీ హెచ్ సీ లు మల్లేష్, నరేందర్, సుదర్శన్, పీసీ అనిల్ లను సర్కిల్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి అభినందించారు.



బోధన్ పట్టణంలోని బిజెపి కార్యాలయంలో బోధన్ మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జ్ జంగం మధుకర్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా పాల్గొని పోటీదారులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. బిజెపి పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్ వారికి పూలమాల శాలువాతో సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి గారు, అడ్లూరి శ్రీనివాస్ గారు, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి కూరేళ్ళ శ్రీధర్ గారు, నీలం సర్పంచ్ యోగేష్ గారు, ఎదపల్లి సర్పంచ్ రాంచందర్ గారు, పట్టణ మాజీ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, మాజీ కౌన్సిలర్ మాసిని వినోద్, ధర్మన్న, పవన్ కుమార్, ఏనుగంటి గౌతమ్ గౌడ్, గాదె సందీప్, మీర్జాపురం అరవింద్, పప్పుల వేణు, గుంత గంగాధర్, కందికట్ల వాసు, దేవుకట్టే శివరాజ్, కలికొటే కృష్ణ, కుమార స్వామి, కస్ప లింగం, వినోద్, రాజు, చరణ్ తదితరులు పాల్గున్నారు.

# సౌమ్య కుటుంబానికి అండగా ఉంటాం.

## నిమ్స్ లో సౌమ్యను పరామర్శించిన కల్వకుంట్ల కవిత.



నిజామాబాద్ జనవరి 27( ప్రజా గళం ప్రతినిధి ) గంజాయి బ్యాచ్ దాడిలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న సౌమ్య కుటుంబానికి అండగా ఉంటామని కల్వకుంట్ల కవిత హామీ ఇచ్చారు. ఇటీవల గంజాయి ముఠా దాడిలో తీవ్రంగా గాయపడి నిమ్స్ లో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను కవిత మంగళవారం పరామర్శించారు. సౌమ్య కుటుంబానికి అండగా ఉంటామని కల్వకుంట్ల కవిత హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని గంజాయి, డ్రగ్స్ ముఠాలపై నిఘా ఏర్పాటు చేసి పోలీసులకు సమాచారం అందించాలని జాగృతి కార్యకర్తలకు ఆమె పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు దూరం కావటానికి కారణం సంతోష్ రావేనని ఆమె అన్నారు. గద్దర్ లాంటి నాయకులు గంటలు గంటలు గేట్ బయట వేచి చూడటం, ఈటల లాంటి వారు బయటకు రావటానికి కూడా ఈ సంతోష్ రావే కారణం. కేసీఆర్ ఫామ్ హౌస్ లో సగం ఇడ్లి తిన్నారా? పూర్తిగా ఇడ్లి తిన్నారా? అన్న సమాచారాన్ని కూడా గుంపు మేస్త్రీకి చేరవేసేది సంతోష్ రావే. గుంపుమేస్త్రికి ప్రధాన గూఢచారి సంతోష్ రావు. అందుకే ఆ గూఢచారిని శిక్షిస్తాడని నేను నమ్మటం లేదు. సంతోష్ రావు ను సిట్ పిలవటం మంచిదే. కానీ ఆయనకు శిక్ష పడటం అనుమానమే. ఇటువంటి దుర్మార్గుడికి కేటీఆర్ , హరీష్ రావు ఎందుకు వత్తాసు పలుకుతున్నారో అర్థం కావటం లేదు. నేను గతంలో చెప్పిన దయ్యాల్లో మొదటి దయ్యమే సంతోష్ రావు. నిజంగా చట్టం తన పని తాను చేసుకుంటూపోతే కచ్చితంగా ఈ దుర్మార్గుడికి శిక్ష పడుతుందన్నారు.. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా పోలీసులు తమ పని తాము చేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నా. ఒక్కోసారి మన నీడ కూడా మన కళ్లను కప్పే పరిస్థితి వస్తుంద న్నారు. ఉద్యమకారులను కేసీఆర్ కు దూరం చేసిన పాపం కచ్చితంగా ఈ దుర్మార్గుడికి తగులుతుందన్నారు. నిజామాబాద్ కు చెందిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కుటుంబాన్ని పరామర్శించాం. ఆమె పరిస్థితి కొంచెం క్రిటికల్ గా ఉన్నప్పటికీ కాస్త ఇంప్రూమెంట్ ఉందన్నారు.. ఒక ఎక్సైజ్ కానిస్టేబుల్ ను చంపే ధైర్యం గంజాయి బ్యాచ్ చేసిందంటే ప్రభుత్వం అంటే వారికి ఏ మాత్రం భయం లేదని స్పష్టమవుతోంది. డ్రగ్స్, గంజాయి ఫ్రీ చేస్తామని ఈ ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. కానీ దురదుష్టమేమిటంటే గ్రామాల్లో కూడా ఫ్రీ గా గంజాయి, డ్రగ్స్ దొరికే పరిస్థితి వచ్చిందని ఆమె అన్నారు. స్కూల్ లోకి కూడా గంజాయి, డ్రగ్స్ తీసుకొచ్చి పిల్లలను పాడు చేస్తున్నారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. దీని కారణంగా మా ఆడవాళ్లే బాధితులుగా మారే పరిస్థితి ఉంటుందన్నారు. గృహహింస ఘటనలు జరగటానికి డ్రగ్స్, గంజాయి కారణమవుతోందన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మత్తు వదిలి డ్రగ్స్, గంజాయి మాఫియా పై వారి ప్రతాపం చూపాలన్నారు. అదే విధంగా ఎక్సైజ్, ఫారెస్ట్ సిబ్బందికి వెపన్స్ ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. వాళ్లకు ట్రైనింగ్ లో గన్ ఫైరింగ్ ఉంటుంది. కానీ వెపన్స్ ఇవ్వటం లేదన్నారు. వారి వద్ద వెపన్స్ ఉంటే గంజాయి, డ్రగ్స్ మాఫియాకు కాస్త భయం ఉంటుందని కవిత స్పష్టం చేశారు. డ్రగ్స్, గంజాయి మహమ్మరిని తరిమికొట్టేందు కు జాగృతి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిస్తున్నా. డ్రగ్స్, గంజాయి ముఠాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కవిత సూచించారు. సౌమ్య కుటుంబానికి జాగృతి తరఫున అండగా ఉంటామన్నారు.

## వ్యవసాయ పంటపోలాల్లోని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లకు వెంటనే వెల్డింగ్ చేయించుకోవాలి.:ఎస్ఐ ముత్యాల రమ రైతులకు సూచన.

ఎడపల్లి,జనవరి 27: (ప్రజాగళం) ఎడపల్లి మండలంలోని రైతులు తమ పంటపొలాల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లకు వెంటనే వెల్డింగ్ చే యించాలని ఎడపల్లి ఎస్ ఐ ముత్యాల రమ సూచిం చారు.ఈ మేరకు ఆమె మంగళవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..ఇటీవల ఇబ్రహీంపూర్ శివారులో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అధికారుల సహకారంతో వ్యవసాయ పంటపొలాల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లకు వెల్డింగ్ చేయడం జరిగింది అని గుర్తు చేశారు.తాము రెండు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లకు వెల్డింగ్ చేయడం వల్ల ఆ రెండింటిని దొంగతనం జరగకుండా ఆపగలిగామని ఆమె తెలిపారు.ఇటీవల వెల్డింగ్ లేకుండా ఉన్న పంటపొలాల్లోని విద్యుత్ ట్రాన్స్ లు గుర్తు తెలియని దుండగులు దొంగతనాలకు పాల్పడుతున్నారని ఆమె అన్నారు.దింతో రైతులు నష్టపోతున్నారని అన్నారు.ఈ రైతులు తమ పంట పొలాల్లోని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లకు వెంటనే వెల్డింగ్ చేయించాలని,దింతో ట్రాన్స్ ఫార్మర్ లు చోరీ జరుగ కుండా సురక్షితంగా ఉంటాయాని,దొంగతనం జరుగ కుండా ఉంటాయాని,రైతులను పోలీస్ శాఖ,విద్యుత్ శాఖ అధికారులు కోరుతున్నట్లు ఎస్ఐ రమ తెలిపారు.



## ఈ నెల 28, 29 న ఇఎంఆర్ఐ సంస్థ నందు ఉద్యోగ నియామకాల కోసం ఇంటర్వ్యూలు

బోధన్ ప్రతినిధి,జనవరి 27: (ప్రజా గళం) ఇఎంఆర్ఐ (108)ఇఎంటి (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషి యన్)ఉ ద్యోగాల కోసం ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుంది అని ప్రోగ్రాం మేనేజర్ ఎన్.జనార్ధన్ తెలిపారు.ఈ మేరకు మంగళవారం అయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆసక్తి గల అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను అలాగే ఒక జిరాక్స్ సెట్ ను వెంట తీసుకొని ఇంటర్వ్యూకి హాజరు కావాలని అయన సూచించారు.ఈఎంటి అర్హతలు.బి.ఎస్ సీ (బిజడ్ సీ),బి.ఎస్ సీ.నర్సింగ్,బి.ఫార్మా,డి.ఫార్మా, డిఎంఎల్ టి/ఎంఎల్ టి,ఏఎన్ఎం/జిఎన్ఎం,వయస్సు 30 సంవత్సరాల లోపు ఉండాలని అన్నారు.ఇంట ర్వ్యూ సమయాలు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగుతాయని అన్నారు. ఇంటర్వ్యూ నిర్వహించే ప్రదేశం




నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ అస్పత్రిలో ఇంట ర్వ్యూ నిర్వహిస్తారని చెప్పారు.ఏ ఇతర సమాచారం కొరకైన ఈ క్రింది నెంబర్ ను సంప్రదించాలని సూచించా రు.హెల్త్ హైదరాబాద్.EMRIG.ఎన్.జనర్దన్ ప్రోగ్రాం మేనేజర్.MRI గ్రీన్ హెల్త్ సర్వీసెస్ బివర్ ఎంజాల్, మేడ్చల్ ఫైనాడ్ సికింద్రాబాద్ -500078 తెలంగాణ, ఇండియా.91402546 2222/2600-9140254 62178 ఎమర్జెన్సీ అంబులెన్సు సర్వీసెస్,హెల్తకేర్ ఔట్రీస్ట్ సర్వీసెస్ పోలీస్ హెల్ప్ లైన్,సివిక్స్ సర్వీసెస్ హెల్ప్ లైన్ మల్టీస్పెషలిటీ హాస్పిటల్ ఎమర్జెన్సీ మెడిసి న్ ఎక్సుద్యుకేషన్ ఉమెన్ కౌన్సిలింగ్ అండ్ రెస్క్యూ మొబైల్ వెటరినరీ సర్వీసెస్,స్టూడెంట్ కౌన్సిలింగ్ హెల్ప్ లైన్ సీఎస్ఆర్ పార్టనర్షిప్స్ కు సంప్రదించాలని ప్రోగ్రామ్ మేనేజర్ ఎన్.జనార్ధన్ సూచించారు.

## కామ్రేడ్ కర్నాటి యాదగిరన్న ప్రథమ వర్ధంతి సభ పోస్టర్ల ఆవిష్కరణ

నిజామాబాద్. కామ్రేడ్ కర్నాటి యాదగిరన్న ప్రథమ వర్ధంతి సభ పోస్టర్ల ఆవిష్కరణ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ యాదగిరన్న ప్రథమ వర్ధంతి సభ పోస్టర్లను పార్టీ అర్బన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్.ఆర్ భవన్, కోటగల్లిలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ... ఆదర్శ కమ్యూనిస్టు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు సుదీర్ఘకాలంగా పార్టీ జిల్లా కార్యదర్శిగా పనిచేసిన యాదగిరన్న ప్రథమ వర్ధంతి సభను పార్టీ అర్బన్, రూరల్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1న జిల్లా కేంద్రంలోని గాయత్రి నగర్, వెంకటేశ్వర కళ్యాణం నిర్వహిస్తున్నామన్నారు. గత 4 దశాబ్దాలుగా నిజామాబాద్ జిల్లాలో జరిగిన ప్రజా ఉద్యమాలలో కామ్రేడ్ యాదగిరన్న పాత్ర మరువలేనిదన్నారు. నిజాంసాగర్, సింగూరు జలాలకై జరిగిన పోరాటానికి కామ్రేడ్ యాదగిరన్న నాయకత్వం వహించాడన్నారు. జిల్లాలో కార్మిక, రైతాంగ పోరాటాలకు మార్గదర్శనం చేశాడన్నారు. కామ్రేడ్ యాదగిరన్న ప్రథమ వర్ధంతి సభకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి, సెక్రటేరియట్ సభ్యులు ముఖ్య వక్తలుగా హాజరవుతున్నా రన్నారు. పార్టీ శ్రేణులు, విప్లవాభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ప్రథమ వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఎం.నరేందర్ నిజామాబాద్ బోధన్ డివిజన్ కార్యదర్శులు ఎం.వెంకన్న డి.రాజేశ్వర్ నగర కార్యదర్శి ఎం.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

